# వింత పశువు

## పాలకూర సీతాలత

జ్ఞానేశ్వరరావు స్కూల్‌బాగ్ భుజాన తగిలించుకుని మెట్లు దిగుతుంటే అరుగుమీద వడ్లు కొలుస్తూ నాగన్న కనిపించాడు ఆశ్చర్యంగా వాడివైపు చూస్తూ

ఏరా? ఈ రోజు స్కూలుకి రావా! ఇంకా ఇక్కడే పని చేస్తున్నావు అన్నాడు

ఒకసారి తలఎత్తి మిత్రుడి వైపు చూసి తలదించుకున్నాడు నాగన్న

"లేదు దొరా నేను సదువు మానేత్తన్నాను అన్నాడు

ఎందుకని? అడిగేడు జ్ఞానేశ్వరరావు

అది అంతే అన్నట్టుగా తలవంచుకుని పనిలో పడిపోయేడు నాగన్న

'ఏరా? ఇంకా స్కూలుకి వెళ్లలేదూ? అంటూ గుమ్మందగ్గరకు వచ్చాడు జ్ఞానేశ్వరరావు తండ్రి వీరాంజనేయులు

వెళ్తున్నా నాన్నా అంటూ మెట్లు దిగి స్కూలుకి వెళ్లిపోయాడు జ్ఞానేశ్వరరావు

జ్ఞానేశ్వరరావు, నాగన్నలు ఇద్దరూ పదేళ్ల వయసు వాళ్లు భూస్వామి వీరాంజనేయులు దగ్గర పనిచేసే రైతు సూరన్న కొడుకు ఈ నాగన్న తను ఎలాగూ చదువుకోలేకపోయాడు గదా కొడుకుకైనా కొంత విద్యాగంధం అబ్బుతుందని నాగన్నను స్కూల్లో చేర్పాడు సూరన్న అప్పుడప్పుడు నాగన్న వచ్చి వీరాంజనేయులుగారి ఇంట్లో చిన్న చిన్న పనులు చెయ్యడం మామూలే

జ్ఞానేశ్వరరావు ఆ రోజు స్కూలుకి వెళ్లాడన్న మాటేగానీ అతని దృష్టి అంతా నాగన్న మీదే ఉంది ఇద్దరూ మంచి స్నేహితులు నాగన్న చదువు ఎందుకు మానేశాడు? వాడు ఇక ముందు స్కూల్లో తనకు కనిపించకపోతే తను మాత్రం చదువుకోగలడా? వాడు ఈ ఒక్కరోజు క్లాసులో లేకపోతేనే తనకు ఏదోలా ఉంది ఇక ముందు ప్రతీ రోజూ ఇలాగే వుంటే ఎలా? అయినా వాడు చదువు ఎందుకు మానేస్తున్నాడు? అంత అవసరం ఏ మొచ్చింది?

స్కూల్లో ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపాడు జానేశ్వరరావు

* * *

స్కూలునుంచి ఇంటికి రాగానే పుస్తకాల సంచి ...సుకుని, కాళ్లు కడుక్కున్నాడు జ్ఞానేశ్వరరావు ... ఇచ్చిన చెగోడీలు జేబులో పోసుకున్నాడు - ...డికో బయలుదేరుతుంటే తల్లి అడిగింది

నాగన్నను కలుసుకుందుకమ్మా వాళ్ల ఇంటికి అన్నాడు

వాడు ఇక్కడే గొడ్లసావిడిలో ఉన్నాడు 'గేదెల్ని కడుగుతున్నాడు అంది తల్లి

అమ్మా! వాడు స్కూలుకి రాడా? అన్నాడు

రాడురా పదిరోజుల క్రితం వాళ్ల నాన్నని పొలంలో ఎద్దు పొడిచింది కదా మొన్న సూరన్న చచ్చిపోయాడు వాళ్లమ్మ కుంటిది కావడంతో ఇల్లు విడిచి రాలేదు అందుకే నాగన్న స్కూలు మానేసి మనింట్లో పాలేరుగా చేరాడు ఇల్లు గడవాలి కదా అంది

పాపం సూరన్న చచ్చిపోయేడా? అన్నాడు భాధగా జ్ఞానేశ్వరరావు అవునన్నట్టు తల ఊపింది తల్లి

సరే ఒకసారి వాడితో మాట్లాడి వస్తాను అంటూ గొడ్లసావిట్లోకి వెళ్లాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న ఎండుగడ్డితో గేదెల్ని కడుగుతున్నాడు

నాగన్నా పిలిచాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న తల ఎత్తాడు

ఎరా? ఎందుకని స్కూలుకురావు? నిజమే చెప్తున్నావా? అన్నాడు

అసత్తెం సెప్పనేదు దొరా అన్నాడు నాగన్న

ఎందుకని?

"మా అయ్య పోయిండు గందా — కూడు ఎట్టొత్తది? ఏదో ఒక పని సేసుకోవాల గంద పెద్దదొర మంచోడు గనక నాకు పని ఇచ్చిండు అన్నాడు నాగన్న

జేబులోంచి చెగోడీలు తీసి నాగన్నకు ఇయ్యబోయాడు

సేతులు మట్టిగున్నాయి నువ్వు తిను అన్నాడు నాగన్న

అయితే ఇక ఎప్పటికీ స్కూలుకి రావా?

ఊహు అన్నట్టు తల ఊపాడు నాగన్న

మన తెలుగు మాష్టారు ఏమన్నారో నీకు గుర్తులేదా? అడిగేడు జ్ఞానేశ్వరరావు

ఏమన్నారు? అన్నట్టు కనుబొమ్మలు ఎగరేశాడు నాగన్న

'విద్యలేనివాడు 'వింత పశువు' అన్నారు అంటే చదువుకోనివాడు రెండుకాళ్ల పశువు అని అర్థం విద్య మనిషిలో వివేకాన్ని పెంచుతుంది మంచిని, చెడుని విడివిడిగా గుర్తించగల జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది మూఢత్వాన్ని దూరం చేస్తుంది తను నేర్చుకున్న పాఠాన్ని తనకు అర్థం అయినా కాకపోయినా విన్నది విన్నట్టు వల్లించాడు జ్ఞానేశ్వరరావు

దొరా నేను పసువుల మద్దెన తిరగాలిసిన మడిసిని నేనూ ఒక పశువునే అయిపోతే నట్టం ఏటున్నాది? నన్ను ఇంత పసువని ఎవురన్నా పిలిచినా నేను బాదపడేదినేదు అన్నాడు నాగన్న

నువ్వు చదువు మానేస్తే నాకూ చదువుకోవాలని లేదురా అన్నాడు జ్ఞానేశ్వరరావు

అట్టనకు దొరా నువ్వు దొరల ఒంశంలో పుట్టినోడివి సక్కగా సదువుకోవాల ఉద్యోగాలు సెయ్యాల ఊల్లు ఏలాల అన్నాడు నాగన్న

చిన్నగా నిట్టూర్చాడు జ్ఞానేశ్వరరావు

నాగన్నను ఒప్పించడం కష్టం అని తేలిపోయింది అతనికి

సరేరా నీ ఇష్టం అన్నాడు జ్ఞానేశ్వరరావు

* * *

సంవత్సరాలు గడిచిపోయాయి కాలం చాలా మార్పులే తెచ్చింది

వీరాంజనేయులుగారు ఏదో కోర్టు కేసులో ఇరుక్కున్నారు ఆస్తిపోయినా ఫరవాలేదు కానీ తనకు చెడ్డపేరు రాకూడదనుకుని చాలా ఎకరాల భూమిని ఆ కేసుకోసం ఖర్చు చేశారు జ్ఞానేశ్వరరావుకి రెండు ఎకరాల పొలం మాత్రం ఇయ్యగలిగారు జ్ఞానేశ్వరరావు చదువుకుని డిగ్రీ తెచ్చుకుని ఆ పల్లెకు దగ్గర్లో ఉన్న పట్నంలో ఉద్యోగం చేసుకుంటున్నాడు పెళ్లిచేసుకున్నాడు అతనికి ముగ్గురు ఆడపిల్లలు

నాగన్న ఆ పల్లెలోనే పెరిగాడు జ్ఞానేశ్వరరావు రెండు ఎకరాల భూమి కౌలుకి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు వ్యవసాయపు పనులు చేసుకుంటూనే చదువు మీద ఆసక్తి చంపుకోలేక పుస్తకాలు చదువుకుంటూ జ్ఞానం వృద్ధి చేసుకున్నాడు అతని భార్య కొంచెం చదువుకున్నది కావడంతో భర్త యాస భాషను పూర్తిగా మార్చేసింది అతనికి ఇద్దరు అమ్మాయిలు

ఒకరోజు విత్తనాలు కొనడంకోసం పట్నం వెళ్లిన నాగన్న జ్ఞానేశ్వరరావు ఇంటికి వెళ్లాడు

నమస్తే దొరా అన్నాడు

రారా కూర్చో అంటూ కుర్చీ చూపించాడు జ్ఞానేశ్వరరావు కానీ నాగన్న మాత్రం నేలమీద కూర్చున్నాడు

విత్తనాలు కొనడంకోసం వచ్చాను అన్నాడు నాగన్న

'అలాగా' అన్నట్టు తలఊపాడు

అమ్మగారు లేరా? అడిగాడు నాగన్న

ఉందిరా దానికి ఒంట్లో నీరసం ఇంటి పనులు కూడా సరిగ్గా చేసుకోలేకపోతోంది పైగా ఇప్పుడది ఒట్టిమనిషి కూడా కాదు ' అన్నాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న మాట్లాడలేదు

మీ ఆవిడ, పిల్లలు బాగున్నారా? అడిగేడు జ్ఞానేశ్వరరావు

పరిమిత కుటుంబం సంతోషంగానే ఉన్నాం అన్నాడు నాగన్న

అంటే ఆశ్చర్యపోతున్న జ్ఞానేశ్వరరావుతో

అవును దొరా పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. అన్నాడు నాగన్న

అదేమిట్రా కొడుకు పుట్టనే లేదు కదా తొందరపడ్డావు

లేదు దొరా! నా తాహతు నాకు తెలుసు ఇద్దరి-కంటె ఎక్కువైతే పోషించలేను మళ్ళీసారి కొడుకే పుడతాడన్న నమ్మకం ఏముంది? కూతురు అయి-నంత మాత్రాన మనమీద ప్రేమ వుండదా దొరా? ఎందరు కొడుకులు పెళ్ళాం మోజులో పడి తల్లి-దండ్రుల గుండెల్లో చిచ్చు పెట్టడం లేదు? ఎందరు కూతుళ్ళు పెళ్ళి జరిగి వెళ్ళిపోయినా కూడా తల్లి-దండ్రులకోసం ప్రాకులాడటంలేదు?'

లేదురా ఈ రేడియోలు, ప్రకటనలు నిన్ను చెడిపాయి

లోపల్నుంచి జ్ఞానేశ్వరరావు భార్య వసంత ఈ సంభాషణ అంతా వింటోంది లేదు దొరా నాకు ఒకళ్ళు చెప్పడం ఎందుకు? నా గురించి నేను ఆలోచించుకోలేనా? అనవసరంగా సంతానం పెంచు-కుని వాళ్ళని పోషించలేక నేను అవస్థ పడుతూ నా పిల్లలకు అసంతృప్తి ఇస్తూ, ఎందుకు దొరా ఇది పైగా మా ఇంటిదాని ఆరోగ్యం. కూడా దృష్టిలో ఉంచుకుని

వసంత ఆశ్చర్యపోయింది

పెంచే ఓపిక భర్తకు ఉన్నా, కనే ఓపిక తనకు లేదని భర్తకు నచ్చచెప్పింది ముగ్గురు కూతుళ్ళ తర్వాత మళ్ళీ ఇప్పుడు తనకు కడుపు ఈసారి కూడా అమ్మాయి అయితే మరొకసారి కూడా ఈ బరువు తప్పదు తన ఆరోగ్యం ప్రతి కాన్పుకీ క్షీణించి-పోతోంది భర్తకు ఎంతగా చెప్పినా వినడు కొడుకు కావాలట అలాంటిది పల్లెటూల్లో పొలందున్ను-కుంటూ, చదువుకి దూరం అయిన ఈ నాగన్నలో ఎన్ని ఆదర్శాలు!

నీ ఖర్మ అయినా ఆపరేషన్ చేయించేసు-కున్నాకా నీకు ఇంకేం బోధించను? తప్పు చేశావనీ తొందర పడ్డావనీ చెప్పగలను

అది మీ ఉద్దేశ్యం దొరా కాని తప్పుచేశానని నేను అనుకోవటంలేదు తొందర పడ్డాననీ భావించటం-లేదు నా మనసు చెప్పింది ఆచరించాను నా మనసుకి తృప్తి కలిగించాను నాకు అదేచాలు సరే వస్తాను దొరా అంటూ లేచాడు నాగన్న

వసంత ఓపిక తెచ్చుకుని గుమ్మం దగ్గరకు వచ్చి

ఆగు నాగన్నా! కాఫీ తాగి వెళ్ళువుగాని.' అంది

ఒద్దులే తల్లీ విశ్రాంతి తీసుకో మీకు అసలే నీరసంగా ఉందట కదా అంటూ మరొకసారి జ్ఞానేశ్వరరావుకి నమస్కారం చెప్పి వెళ్ళిపోయాడు నాగన్న

వసంత లోపలకు వెళ్తుంటే-

నాకు ఇయ్యి కాఫీ అన్నాడు జ్ఞానేశ్వరరావు

కాఫీ చెయ్యడంకోసం వంటింట్లోకి వెళ్ళిన వసంత భర్త మూర్ఖత్వాన్నీ నాగన్న వివేకాన్నీ తలుచు-కుంది

జ్ఞానేశ్వరరావు చదువుకున్నాడు కానీ జ్ఞానం సంపాదించుకోలేదు

నాగన్న చదువుకోలేదు జ్ఞానాన్ని మాత్రం ఆర్జించుకున్నాడు

నిజానికి జ్ఞానేశ్వరరావు వింత పశువు

ఈ జ్ఞానేశ్వరరావే అజ్ఞానేశ్వరరావు □

